**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 18.10.2026** **సమయం:19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. తజికిస్థాన్ రాజధాని దుషాంబేలో రేపు ప్రారంభమయ్యే షాంఘై సహకార సంస్థ -SCO ప్రభుత్వాధినేతల 25వ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొంటారు.
2. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగైన వృద్ధిని కనబరుస్తున్నప్పటికీ, వాణిజ్య ఉద్రిక్తతలు, ఇంధన సరఫరాలో అంతరాయాలు, ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ముప్పుగా పరిణమిస్తున్నాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి విధాన కమిటీ - ఐఎంఎఫ్ హెచ్చరించింది.
3. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.
4. జపాన్‌లోని ఐచి-నగోయాలో ఆసియా పారా క్రీడలు ఈ రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి.

.....................................................................

## RAJNATH - SCO TAJIKISTAN

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, షాంఘై సహకార సంస్థ -SCO ప్రభుత్వాధినేతల మండలి 25వ సమావేశంలో పాల్గొనేందుకు తజికిస్థాన్ రాజధాని దుషాంబేలో పర్యటించనున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశం రేపు ప్రారంభం కానుంది. ఈ సమావేశంలో SCO సభ్య దేశాల మధ్య బహుళపక్ష సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించనున్నారు. ముఖ్యంగా వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడులు, అనుసంధానత, నూతన ఆవిష్కరణలు, సాంస్కృతిక సంబంధాలు వంటి అంశాలపై చర్చిస్తారు. ప్రస్తుతం

కొనసాగుతున్న సహకార కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తారు అనంతరం, సంస్థ ఆర్థిక, సంస్థాగత కార్యకలాపాలకు సంబంధించిన నిర్ణయాలను కూడా ఈ సమావేశంలో పరిశీలించే అవకాశం ఉందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. SCO సభ్య దేశాలతో భారత్ తమ ఆలోచనలు, అభిప్రాయాలు పంచుకోవడానికి, సంస్థ పరిధిలో ఆచరణాత్మకమైన, పరస్పర ప్రయోజనకరమైన సహకారాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అంశాలపై చర్చించేందుకు ఈ సమావేశం ఓ అవకాశం కల్పించనుంది.

....NSD

**IMF- WORLD ECONOMY**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగైన వృద్ధిని కనబరుస్తున్నప్పటికీ, యుద్ధాలు, వాణిజ్య ఉద్రిక్తతలు, ఇంధన సరఫరాలో అంతరాయాలు, పెరుగుతున్న రుణభారం ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి ముప్పుగా పరిణమిస్తున్నాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి విధాన కమిటీ - ఐఎంఎఫ్ హెచ్చరించింది. నిన్న బ్యాంకాక్‌లో 54వ సమావేశం అనంతరం అంతర్జాతీయ ద్రవ్య, ఆర్థిక కమిటీ - ఐఎంఎఫ్‌సీ ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపింది. కొనసాగుతున్న ఘర్షణలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన,దేశాల్లో ఆహారం, ఇంధన భద్రతకు ముప్పు ఏర్పడవచ్చని హెచ్చరించింది. కృత్రిమ మేధస్సు రంగంలో వేగవంతమైన పురోగతి... ఉత్పాదకతను, పెట్టుబడులను పెంచగలదని కమిటీ అభిప్రాయపడింది. వాణిజ్య ఉద్రిక్తతలు, దేశాల రుణ సమస్యలను పరిష్కరించేందుకు విశ్వసనీయమైన ద్రవ్య విధానాలు, కేంద్ర బ్యాంకుల స్వతంత్రత, అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని IMFC పిలుపునిచ్చింది.

....NSD

**బతుకమ్మ**

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రకృతితో మమైకమైన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఊరూ వాడా పూల పండుగ జోష్ లో నిమగ్నమయ్యారు. తీరొక్క పూలతో

నిలువెత్తు బతుకమ్మలు పేర్చి ఆట పాటలతో సందడి చేస్తున్నారు. దాదాపు రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నాయి.
హైదరాబాద్ హుస్సేన్ సాగర్ తీరాన ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి, ఈ వేడుకలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పేలా ఘనంగా ఏర్పాట్లు చేశారు. 700 మంది కళాకారులతో 30 కళారూపాల ప్రదర్శనలు జరగనున్నాయి. 700 బతుకమ్మలతో హుస్సేన్ సాగర్ తీరాన ఆడపడుచులు సందడి చేశారు. ఈ సాయంత్రం మొదలైన వేడుకలు అర్ధ రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది.

...డెస్క్

## FSSAI- NOTICE

భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ — (FSSAI), రెడీ-టు-డ్రింక్ పాల ఆధారిత పానీయాల లేబులింగ్, ప్రకటనల్లో తప్పుదారి పట్టించే వివరాలు ఉన్నాయన్న ఆరోపణలపై ప్రముఖ తయారీ సంస్థలకు నోటీసులు జారీ చేసింది. ఉత్పత్తుల ప్యాకేజింగ్‌పై ఉన్న సమాచారం, ఆన్‌లైన్ ప్రకటనల్లో పేర్కొన్న వివరాల మధ్య వ్యత్యాసాలను గుర్తించినట్లు నియంత్రణ సంస్థ సోషల్ మీడియాలో వెల్లడించింది. ముఖ్యంగా, కాఫీ రుచితో కూడిన పాల పానీయాల ప్యాకేజీల ముందు భాగంలో ఫ్లేవర్డ్ మిల్క్ అని పేర్కొంటూ, వెనుక భాగంలో ప్రొప్రైటరీ ఫుడ్ గా వర్గీకరించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది.

....NSD

## DELHI HALF MARATHON

ఢిల్లీలో ఈరోజు ఉదయం జరిగిన హాఫ్ మారథాన్‌లో కెన్యాకు చెందిన చార్లెస్ మాటాటా పురుషుల ఎలైట్ విభాగంలో విజేతగా నిలిచారు. మహిళల విభాగంలో ఇథియోపియాకు చెందిన వుడినేష్ అలెము విజయం సాధించారు. దేశ రాజధాని జరిగిన ఈ పోటీల్లో దాదాపు 40

వేల మంది పాల్గొన్నారు. ప్రతిష్ఠాత్మక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వద్ద ముగిసిన 21.097 కిలోమీటర్ల పురుషుల ఎలైట్ రేసును మాటాటా 58 నిమిషాల 52 సెకన్లలో పూర్తి చేశారు. దీంతో 2020లో ఇథియోపియాకు చెందిన అమేదెవోర్క్ వాలెలెగ్న్ నెలకొల్పిన 58 నిమిషాల 53 సెకన్ల రికార్డును ఒక సెకను తేడాతో అధిగమించారు.

....NSD

**EVE WB- PANDAL- STAMPEDE**

పశ్చిమ బెంగాల్‌లోని చోర్‌బాగన్ దుర్గాపూజ మండపం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి అరెస్టయిన ఏడుగురికి స్థానిక న్యాయస్థానం ఈరోజు పది రోజుల పోలీసు కస్టడీ విధించింది. నిన్న సాయంత్రం వర్షం కారణంగా ఏర్పడిన పరిస్థితుల మధ్య భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 25 మంది గాయపడ్డారు. అరెస్టయిన వారిలో దుర్గాపూజ కమిటీ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు, అలాగే ప్రైవేటు భద్రతా సంస్థకు చెందిన ఇద్దరు సిబ్బంది ఉన్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని ప్రధాన దుర్గాపూజ మండపాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి సువేందు అధికారి ప్రకటించారు. మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల పరిహారంతో పాటు ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం కూడా మృతుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాను ప్రకటించింది. కాగా ఈ ఘటనకు సంబంధించి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభమైంది.

....NSD

**NABIN - GWALIOR - KOLKATA**

గ్వాలియర్‌లోని శీతలామాత ఆలయం సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు నితిన్ నబీన్, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన సామాజిక

మాధ్యమ వేదికలో పేర్కొన్నారు.  ఈ విషాద సమయంలో మృతుల  కుటుంబాలకు ధైర్యం, సహనం ప్రసాదించాలని దుర్గామాతను ప్రార్థించారు. అలాగే, కోల్‌కతాలోని చోర్‌బాగన్ పూజా మండపం వద్ద జరిగిన విషాదకర తొక్కిసలాట ఘటనలో ప్రాణనష్టం సంభవించడంపై నితిన్ నబీన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అధికారులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి కలగాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, ప్రార్థించారు.

....NSD

**MAHARASHTRA- ROAD ACCIDENT**

మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. వీరిలో 11 ఏళ్ల బాలుడు కూడా ఉన్నారు. జిల్లా కేంద్రానికి సుమారు 55 కిలోమీటర్ల దూరంలో, మజల్‌గావ్ తాలూకాలోని ఖమ్‌గావ్–పంధర్‌పూర్ జాతీయ రహదారిపై శిందేవాడి క్రాస్‌రోడ్డు వద్ద ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు.  మృతులంతా మజల్‌గావ్‌కు చెందినవారుగా గుర్తించారు. వీరు పొరుగున ఉన్న ధారాశివ్ జిల్లాలోని తుళజాపూర్‌కు కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై ఉన్న గుంతలను తప్పించేందుకు కారు పక్కకు మళ్లించగా, ఎదురుగా వస్తున్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సును ఢీకొన్నట్లు సమాచారం.

....NSD

**UKRAINE STRIKE - RUSSIA**

రష్యాపై ఉక్రెయిన్ దళాలు ఈరోజు భారీ స్థాయిలో వైమానిక దాడులు జరిపాయి. దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా డ్రోన్లతో దాడులు చేసేయి.సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని చమురు ఎగుమతి టెర్మినల్‌లో మంటలు చెలరేగాయి. ఈ దాడుల్లో ఒకరు మరణించగా, మరో ఐదుగురు గాయపడినట్లు నగర గవర్నర్ అలెగ్జాండర్ బెగ్లోవ్ తెలిపారు. పీటర్స్‌బర్గ్ ఆయిల్ టెర్మినల్‌తో పాటు నగరంలోని రుచి చమురు నిల్వ కేంద్రంలోనూ మంటలు చెలరేగాయని వెల్లడించారు.

మరోవైపు, రష్యాలోని 15 ప్రాంతాలతో పాటు, రష్యా నియంత్రణలో ఉన్న ఉక్రెయిన్‌లోని క్రిమియా ద్వీపకల్పం, నల్ల సముద్రం ప్రాంతాల్లో మొత్తం వెయ్యి 15 ఉక్రెయిన్ డ్రోన్లను తమ దళాలు ధ్వంసం చేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉక్రెయిన్ ఇంధన మౌలిక సదుపాయాలపై రష్యా కొనసాగిస్తున్న వైమానిక దాడులను ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఇంధన రంగ కాల్పుల విరమణ ఒప్పందాన్ని రష్యా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు.

....NSD

**MALAYSIA SQUASH**

మలేషియా స్క్వాష్ జూనియర్ ఓపెన్ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన లోకేష్ సుబ్రమణ్యం బాలుర అండర్-17 విభాగంలో విజేతగా నిలిచాడు. ఈరోజు కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్‌లో క్రీడాకారుడు మహమ్మద్ ఇఫ్వాత్ జుల్కిఫ్లీపై వరుస పోటీల్లో విజయం సాధించాడు. రెండో సీడ్‌గా బరిలోకి దిగిన లోకేష్ 11-6, 11-2, 11-8 పాయింట్ల తేడాతో ప్రత్యర్థిని ఓడించాడు.

ఇదిలా ఉండగా, బాలికల అండర్-17 విభాగంలో ఆద్య బుధియా, బాలుర అండర్-17 విభాగంలో ఆర్యమాన్ సింగ్ సెమీఫైనల్స్‌కు చేరుకున్నారు. బాలికల అండర్-13 విభాగంలో దివ్యాంశి జైన్, అండర్-11 విభాగంలో అవిషా అగర్వాల్, బాలుర అండర్-19 విభాగంలో శ్రవిన్ జైన్ క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించారు.

....NSD

**EVE. ASIAN PARA GAMES 2026**

జపాన్‌లోని ఐచి-నగోయాలో ఆసియా పారా క్రీడలు ఈ రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆసియా ఖండంలోని 45 జాతీయ పారాలింపిక్ కమిటీలకు చెందిన సుమారు మూడు వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఐదోసారి జరుగుతున్న ఈ క్రీడా వేడుకలు ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగుతాయి. మొత్తం 18 విభాగాలు ఈ పోటీలు నిర్వహించనున్నారు. నగోయాలోని పలోమా మిజుహో స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు

జరిగాయి.ఈ సందర్భంగా ఆసియ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు, అధికారులకు జపాన్ ప్రధానమంత్రి సనాయే తకాయిచి స్వాగతం పలికారు. భారత బృందానికి పారా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ప్రమోద్ భగత్, స్ప్రింటర్ సిమ్రన్ శర్మ నాయకత్వం వహిస్తున్నారు. కాగా భారత్ తరఫున మొత్తం 168 క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంటున్నారు.

....NSD

**MALAYSIA SQUASH**

India's Lokesh Subramani won the boys' Under-17 title at the Malaysia Squash Junior Open, beating local challenger Muhammad Ifwat Zulkifli in straight games in the final in Kuala Lumpur today. Lokesh, seeded second, defeated his opponent 11-6, 11-2, 11-8.

Aadya Budhia and Aryaman Singh reached the semifinals in the Under-17 girls' and boys' categories, while Divyanshi Jain in Under-13 girls category, Avisha Agarwal in Uner-11 girlscategory and Shravin Jain in Under-19 boys category made it to the quarterfinals.

Net/1627 hrs

**SINGHAL EPI 18.10.26**

**MAHARASHTRA- ROAD ACCIDENT** In Maharashtra, five people, including an 11-year-old boy, were killed in a road accident in Beed district this morning. According to officials, the accident occurred at Shindewadi Cross Road on the Khamgaon-Pandharpur National Highway in Majalgaon tehsil, about 55 kilometres from the district headquarters. The victims, all residents of Majalgaon, were travelling to Tuljapur in neighbouring Dharashiv district when their car reportedly swerved to avoid potholes and collided head-on with a State Road Transport Corporation bus coming from the opposite direction.

**VIKAS/PTI/1630**

**SANJIO DP-II 18-10-26**

**IMF- WORLD ECONOMY** The International Monetary Fund's policy-setting committee has warned that wars, trade tensions, energy disruptions and rising debt threaten global economic stability, despite better-than-expected growth resilience. In a statement after its 54th meeting in Bangkok yesterday, the International Monetary and Financial Committee (IMFC) said ongoing conflicts, supply chain disruptions and geopolitical tensions could drive up commodity prices and worsen food and energy

insecurity, particularly in vulnerable countries. The committee flagged high public debt, rising bond yields and refinancing pressures as key risks to financial stability, warning that governments have less capacity to absorb further shocks. It also noted that rapid advances in artificial intelligence could boost productivity and investment but may amplify existing economic and financial vulnerabilities. The IMFC called for credible fiscal policies, central bank independence and stronger international cooperation to address trade tensions, global imbalances and sovereign debt challenges.

**<<<>>> JPG/IANS/1222**

**SANJIO DP-I 18-10-2026**

**RAJNATH - SCO TAJIKISTAN** Defence Minister Rajnath Singh will visit Dushanbe in Tajikistan to represent India at the 25th Meeting of the Council of Heads of Government of the Shanghai Cooperation Organisation (SCO). The two-day meeting will start tomorrow. The Defence Ministry said that the meeting will focus on strengthening multilateral cooperation among SCO Member States, particularly in the areas of trade, economy, investment, connectivity, innovation and cultural-humanitarian exchanges. It added that the meeting is expected to review the progress of ongoing cooperation initiatives and consider decisions regarding the Organisation's financial and institutional functioning. The meeting will also provide an opportunity for India to exchange views with other SCO Member States on advancing practical and mutually beneficial cooperation within the Organisation.

**<><>SAMARTH/AKSHIT/1210**

**SINGHAL EP- II 18.10.26**

**UKRAINE STRIKE - RUSSIA**

Ukrainian forces launched one of their largest aerial assaults on Russia today, sending more than 1,000 drones across the country and setting an oil export terminal ablaze in St. Petersburg. Governor Alexander Beglov said one person was killed and five were injured in the attack, which sparked fires at both the Petersburg Oil Terminal and the city's Ruchi oil depot.

Russia's Defense Ministry said that its forces had destroyed 1,015 Ukrainian drones over 15 Russian regions, as well as Russian controlled Ukrainian peninsula of Crimea and the Black Sea. Russian forces launched two attacks on the southern Ukrainian city of Zaporizhzhia, killing a woman and injuring at least two other people.

Ukrainian President Volodymyr Zelenskyy condemned Russia's continued aerial strikes on Ukraine's energy infrastructure, accusing

Moscow of violating an energy ceasefire announced by US President Donald Trump. In a social media post, Zelenskyy said Russia had carried out 76 attacks targeting Ukraine's energy, oil and gas sectors in the week since Trump's announcement, despite his call for both sides to halt such strikes. <><><>

**RUPESH/PTI/1644HRS**

**SINGHAL EPII 18.10.26**

**EVE. ASIAN PARA GAMES 2026**

The Asian Para Games 2026 began today in Aichi-Nagoya, Japan, bringing together around 3,000 athletes from 45 National Paralympic Committees. The fifth edition of the continental sporting event will run until October 24, featuring competitions across 18 sports. The opening ceremony was held at Paloma Mizuho Stadium in Nagoya under the theme, “WABI: We Are Beautiful Individuals”. Japanese Prime Minister Sanae Takaichi welcomed athletes and officials from across Asia.

Para-badminton player Pramod Bhagat and sprinter Simran Sharma are leading the Indian contingent as flag-bearers. India has sent a 281-member contingent, including 168 athletes and 113 officials and support staff. The athletes, comprising 112 men and 56 women, will compete in 11 disciplines. The Indian squad includes prominent para-athletes such as javelin thrower Sumit Antil, shooter Avani Lekhara, archer Sheetal Devi, sprinter Simran Sharma, Pramod Bhagat and Bhavina Patel.

The event will be streamed live on the Waves OTT app and Prasar Bharati Sports' YouTube channel.

**<><><>**

**VIKAS/NET/CB/1519**

**SANJIO DP-I 18-10-2026**

**NABIN - GWALIOR - KOLKATA**

**BJP President and Rajya Sabha MP Nitin Nabin expressed sadness over the loss of lives in the horrific road accident near the Sheetla Mata Temple in Gwalior. In a social media post, Mr Nabin**

**described the incident as extremely heartbreaking. He conveyed his condolences to the families who have lost their loved ones in this tragedy. He also prayed to Goddess Durga to grant peace to the departed souls, provide swift recovery to the injured, and bestow patience and strength upon the grieving families during this difficult time.**

He also expressed grief over the tragic loss of lives in the heartbreaking incident at the Chorbagan Sarbojanin Puja pandal in Kolkata. Mr Nabin said that the administration is providing all possible assistance to the affected individuals. He prayed to goddess Durga that she grants peace to the departed souls, ensures swift recovery for the injured, and bestows strength and patience upon the grieving families to endure this immeasurable sorrow.

**<><>NITIKA/AKSHIT/1345**

**SANJIO DP-I 18-10-26**

**FSSAI- NOTICE**

The Food Safety and Standards Authority of India (FSSAI) has issued notices to major manufacturers over alleged misleading labelling and advertising of ready-to-drink dairy beverages. In a social media statement , the regulator said it found discrepancies between product packaging and online advertisements, particularly in coffee-flavoured milk drinks labelled as "Flavoured Milk" on the front but classified as "Proprietary Food" on the back.

FSSAI said the products fall under the standardised "Flavoured Milk" category and flagged violations of food labelling and advertising regulations.

The manufacturers have been asked to explain why action should not be initiated under the Food Safety and Standards Act, 2006. Further action could include stopping non-compliant advertisements and issuing corrective ads. The move aims to ensure accurate product labelling and protect consumers from misleading claims.

**<<<>>> JPG/ANI/1328**

**SINGHAL EPII 18.10.26**

**EVE WB- PANDAL- STAMPEDE**

In West Bengal, a local court today remanded seven people arrested in connection with the Chorbagan Durga Puja pandal stampede to 10 days of police custody. The stampede occurred last evening following a surge in the crowd amid rain, claiming 19 lives and leaving 25 injured.

Those arrested include the puja committee’s secretary and vice-president, along with two employees of a private security agency. Police have registered a case of culpable homicide not amounting to murder in connection with the incident.

Earlier, Chief Minister Suvendu Adhikari announced formation of a high-level committee to review safety arrangements at major Durga Puja pandals across the state.

State government has announced compensation of 25 lakh rupees and a job for the family of each deceased person. Centre has also announced ex-gracia of two lakh rupees to the next of kin of deceased persons, and fifty thousand rupees to those injured .

An investigation by the Special Task Force has also been initiated to establish accountability for the incident.

**<><><> VIKAS/ANI/PTI/CB/1753**

**SINGHAL** **EP-II**

**18.10.2026**

**DELHI HALF MARATHON**

Kenya's Charles Matata shattered the course record to win the men's elite race at the Delhi Half Marathon, while Ethiopia's Wudinesh Alemu took the women's crown as nearly 40,000 people turned up on the streets of the national capital this morning. Matata clocked 58 minutes and 52 seconds to complete the 21.097 km distance at the iconic Jawahar Lal Nehru Stadium and better the previous course record of 58:53, set by Ethiopia's Amedework Walelegn in 2020, by one second. It was also Matata's personal best in the half marathon, bettering his earlier PB of 59:15 recorded in May this year.

Net/1631 hrs